
క్లుప్తంగా

పరామర్శ

పాలకుర్తి : మండల కేంద్రంలో మృతి చెందిన వీరమనేని సుగుణమ్మ(75)మృతదేహాన్ని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు సందర్శించారు. శనివారం మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, వీరమనేని సోమేశ్వర్‌రావు, తిమ్మారావు తదితరులు ఉన్నారు.

నర్మెట: మండలంలోని లోక్యతండాకు చెందిన బానోత్ పాండ్యా (65) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందాడు. ఎమ్మెల్సీ, జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ శనివారం భౌతిక కాయానికి పూలమాల వేసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆమె వెంట పార్టీ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, రాష్ట్ర నాయకుడు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జిల్లా, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

స్వాతంత్య్ర సమరయోధుడి మృతి



శ్రీహరి (ఫైల్)

దేవరుప్పుల : మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, తామరపత్ర గ్రహీత పరవస్తు శ్రీహరి పంతులు(98) శనివారం మృతి చెందాడు. నిజాం సర్కార్ విముక్తి పోరులో విస్నూర్ దేశ్‌ముఖ్‌ల ఆగడాలను అంతమొందించేందుకు నల్లా నర్సింహులు ఏర్పాటు చేసిన రైతాంగ సాయధ దళంలో కీలకంగా పనిచేసి జైలు జీవితం గడించారు. స్థానిక ప్రజాప్రతినిధులు రమాదేవి నర్సింహ్మారెడ్డి, ఎంపీటీసీ రేణుకకిష్టయ్య, సీపీఐ, సీపీఎం, బీఆర్‌ఎస్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి, రమేష్, ఎల్లయ్య, దయాకర్, కృష్ణమూర్తి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతి



రవి (ఫైల్)

రఘునాథపల్లి: మండలంలోని ఫతేషాపూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కళాకారుడు గడ్డం రవి (48) శనివారం అనారోగ్యంతో మరణించాడు. రవి మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పాఠశాలల్లో దీపావళి వేడుకలు



జనగామ: సహస్ర కిడ్స్‌లో

జనగామ: జనగామ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు ఏకశిల పబ్లిక్ స్కూల్, సహస్ర కిడ్స్ వరల్డ్, బాలాజీనగర్‌లోని మృదుల కిడ్స్ డే కేర్‌లో రంగవల్లులు, దీపాలంకరణ చేశారు.



మృదుల కిడ్స్ డే కేర్‌లో →

సంక్షిప్త సమాచారం

ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



స్టేషన్‌ఘన్‌పూర్: నాయీబ్రాహ్మణుల కులదైవమైన ధన్వంతరి జయంతి వేడుకలు డివిజన్ కేంద్రంలో నాయీబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు కె.సతీష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కొలిపాక సతీష్, మండల అధ్యక్షుడు వేణు హాజరై మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులు క్షవరం, వాయిద్యం, మంత్రసాని తదితర పనుల్లో స్థిరపడి సమాజ సేవ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కొలిపాక శంకర్,రాము, రాజు, వెంకటేష్, నవీన్, శ్రీను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు

కొడకండ్ల : స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 25 మందికి కంటి ఆపరేషన్లు చేయించినట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పేరం రాము, దోర్నం ప్రభాకర్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి వారిలో శనివారం హన్మకొండలోని సుస్మిత కంటి ఆస్పత్రికి తీసుకెళ్లి ఆపరేషన్లు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి గాజుల రాములు, సభ్యులు ప్రసన్నకుమార్, మధుసూదన్, లక్ష్మారెడ్డి, రవీందర్, రమేష్, ఉమేష్, ఉపేందర్, సోమన్న, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం



గోనె మహేందర్

పాలకుర్తి: యూత్ కాంగ్రెస్‌లో మండలానికి చెందిన వారిని నూతన పదవులకు సంబంధించిన పత్రాలను విడుదల చేశారు. శనివారం ఈరవెన్నుకు చెందిన మాదాసు హరీష్‌ను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, గోనె మహేందర్‌ను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ మేరకు పత్రాలను సురభి ద్వివెడి జాతీయ అధ్యక్షుడి నుంచి ఉత్తర్వులు అందాయి.

వైభవంగా వార కల్యాణం

చిల్పూరు: చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం భక్తజనుల మధ్య వార కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావుల ఆధ్వర్యంలో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా వైద్యాధికారి రవీందర్‌గౌడ్-భాగ్యలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు హైదరాబాద్‌కు చెందిన శ్రీరామోజు భాస్కరాచారి-వసంత అన్నప్రసాదం చేశారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్రనాగరాజు, కుంచాల సంపత్‌రాజు, వేల్పుల గట్టయ్య, జంగిటి కుమార్, శ్యాంసుందర్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పాలనలోనే సమన్యాయం



చేర్యాల మండలంలో జరిగిన ర్యాలీలో ఓటర్లకు అభివాదం చేస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



ఆకునూరులో గొర్రెపిల్లతో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

- అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక, సామాజిక భద్రత
- కాంగ్రెస్ జనగామ అభ్యర్థి 'కొమ్మూరి'

జనగామ: దేశంలో కాంగ్రెస్ పరిపాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ పట్టణంలో శనివారం పార్టీల చేరికలు, ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బుస్సా శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెంచారపు శ్రీని వాస్‌రెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, కంచ రాములు, చారబుడ్ల దయాకర్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఆకుల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

పట్టణంలోని 4వ, 22వ వార్డుల్లో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపు కోసం ఆరు గ్యారంటీ పథకాలపై అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. కొమ్మూరి కోడలు దివ్య, కూతురు సాయి ప్రియాంకరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, కౌన్సిలర్లు మంత్రి సుమలత, వంగాల కల్యాణి, వేమెళ్ల అరుణ, మునిబేగం, సుజాత పాల్గొన్నారు. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా టీపీసీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ నవీన్ పెట్టం ఆదేశాల మేరకు, నియోజకవర్గ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్‌తో కలిసి కొమ్మూరి యాసారపు పరుశరాములుకు నియామకపత్రం అందించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు.

అవకాశం ఇస్తే.. అవినీతిరహిత పాలన అందిస్తా : కొమ్మూరి

చేర్యాల(సిద్దిపేట): కాంగ్రెస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ జనగామ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాంపూర్, ఆకునూరు, కాశగుడిసెలు, కొత్తదొమ్మాట, సుందరయ్యనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళహారతులు, బతుకమ్మలు, బోనాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పాత పనులు తప్ప కొత్తగా చేసినవి ఏమీ లేవన్నారు. ఆదరించి అవకాశం ఇస్తే అవినీతి రహిత పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంత బిడ్డనైన తనకు నియోజకవర్గ ప్రజలే బలం, బలగమని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీకొట్టి అమలు చేస్తామని చెబుతున్న బీఆర్‌ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా మరో నాలుగేళ్ల అవకాశం ఉన్నా అసెంబ్లీ ఎన్నికల బరిలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎందుకున్నాడో ప్రజలు ఆలోచించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్‌లీడర్ గిరి కొండల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, నాయకులు రామగళ్ల పరమేశ్వర్, నర్సింగరావు, భాస్కర్‌రెడ్డి, ఆగంరెడ్డి, రఘువీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

పార్టీలో చేరికలు

మండల పరిధిలోని కడవేర్గుకు చెందిన పీఏసీఎస్ వైస్‌చైర్మన్ తాళ్లపల్లి నర్సయ్య, వార్డు సభ్యుడు రమేష్‌తో పాటు గ్రామానికి చెందిన పలువురు యువకులు శనివారం కొమ్మూరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే పట్టణానికి చెందిన పలువురు యువకులు ఆకుల నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

కొమ్మూరి గెలుపు ఖాయం

నర్మెట: స్థానికుడు, నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడు జెడ్పీటీసీగా, ఎమ్మెల్యేగా సేవలందించిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపు ఖాయమని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని హన్మంతాపురంలో శనివారం చేపట్టిన ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలతో పాటు గతంలో కొమ్మూరి మండలంలో చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల జిల్లా, మండల స్థాయి నాయకులు దేవులపల్లి భాగ్యమ్మ, బండి అశోక్, ప్రజ్ఞాపురం శ్రీధర్, చెవుల పరశురాములు, కాల్వ అశోక్, ఇరుగు మహేందర్, ఇట్టబోయిన శేఖర్, లాలూ నాయక్, బూస అంజయ్య, మ్యాక రవి, వలబోజు శ్రీను, వలాల్ల లక్ష్మయ్య, అంజనేయులు, లొంక ప్రవీణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



జనగామ : కొమ్మూరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

మన ప్రాంత నాయకున్ని గెలిపించుకుందాం

బచ్చన్నపేట : అసెంబ్లీ ఎన్నికల్లో మన ప్రాంత నాయకుడు కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని గెలిపించుకుందామని మండలంలోని పడమటికేశ్వాపూర్ సర్పంచ్ గిద్దెల రమేష్ అన్నారు. శనివారం గ్రామంలో మండల నాయకులు జంగిటి విద్యానాథ్‌తో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పర్శరాములు, సంతోష్‌రెడ్డి, భాస్కర్, కరుణాకర్‌రెడ్డి, అబ్బాస్, తిరుపతి, రామాచారి, కిష్టయ్య, వినయ్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

కాంగ్రెస్‌తోనే గ్రామాల్లో అభివృద్ధి

జనగామ రూరల్: కాంగ్రెస్‌తోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండీ రహీం అన్నారు. శనివారం మండలంలోని పెద్దరాంచర్లలో కొమ్మూరి గెలుపు కోసం ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కలకుంట్ల శ్యామ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీలు కాదు.. వారంటీ లేదు



బచ్చన్నపేట : అభివాదం చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బండా ప్రకాష్



ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ముదిరాజ్ కులస్తులు

- మూడు గంటల కరెంటంటున్న కాంగ్రెసోళ్లకు ఓట్లు కావాలట..
- తెలంగాణ బాగుపడిందంటే సీఎం కేసీఆర్ కృషి వల్లే..
- ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ: తెలంగాణలో అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటు ఇస్తామంటున్న కాంగ్రెస్‌కు ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 1, 13, 14, 16 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్ని గ్యారంటీలు ప్రకటించినా తెలంగాణలో వారికి వారంటీ లేదని ఎద్దేవా చేశారు. ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. సాగుకు 24 గంటలు నాణ్యమైన కరెంటు సరఫరా చేస్తుంటే .. కాంగ్రెస్ నేతలు 3 గంటలు ఇస్తామంటూ సిగ్గులేని మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కర్ణాటకలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని నాయకులు ఇక్కడకు వచ్చి ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదమన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి కేసీఆర్

మాట ఇస్తే మడమ తిప్పని నేత కేసీఆర్ అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం, హామీలు, ప్రజలకు చెప్పే కార్యక్రమలు ఎన్నో అమలు చేశారన్నారు. జనగామను సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లకు దీటుగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తామని చెప్పారు.

బీఆర్‌ఎస్‌లో భారీ చేరికలు

జనగామ మండలం శామీర్‌పేట శివారు ఉషోదయ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ నాయకులు సంతోష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కొన్నె మహేందర్‌రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షులు బాల్నె సురేష్‌గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ. యాసిన్, వెంకిర్యాల-గోపిరాజుపల్లి ఎంపీటీసీ శాలమ్మ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరగా పల్లా వారికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జమునలింగయ్య, రాష్ట్ర నాయకులు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



పల్లా రాజేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న పార్టీ ముఖ్యనాయకులు

ముదిరాజ్‌ల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

బచ్చన్నపేట : ముదిరాజ్‌ల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని శాసనమండలి వైస్‌చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఉప్పలయ్య అధ్యక్షతన జనగామ నియోజకవర్గ ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పల్లాతో కలిసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ అధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

బచ్చన్నపేటలో..

మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి పల్లా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు మండల శ్రీరాములు, జల్లి సిద్దయ్య, కల్నల్ డాక్టర్ భిక్షపతి, మత్స్య శాఖ రాష్ట్ర చైర్మన్ పిట్టల రవీందర్, జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, జిల్లా చైర్మన్ నీల రాజు, డైరెక్టర్లు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కొడవటూర్ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు సతీష్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు.

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర

తరిగొప్పుల: సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని జనగామ నియోజకవర్గ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమరెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించి రాజేశ్వర్‌రెడ్డి గెలిపించాలని కోరారు. రాజేశ్వర్‌రెడ్డి నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, ఎంపీపీ జొన్నగోని అరితాసుదర్శన్‌గౌడ్, జెడ్పీటీసీ ముద్దసాని పద్మజావెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, సర్పంచ్ ప్రభుదాస్, లింగం, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జనగామ: పల్లా ఇంటింటి ప్రచారంలో జై కొడుతున్న మహిళలు

కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ

నర్మెట: సీఎం కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హన్మంతాపూర్, లుంబియాతండా, తెట్టెకుంట తండాల్లో పాల్గొన్నారు.

పని చేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి

మద్దూరు(హుస్నాబాద్): పనిచేసే ప్రభుత్వానికి మూడోసారి పట్టం కట్టాలని జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కుమారుడు పల్లా అనురాగ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లద్నూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలత మల్లేశం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, ఎంపీటీసీ సమ్మయ్య పాల్గొన్నారు.

జనగామ రూరల్: మండలంలోని మరిగడి గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. మండల నాయకుడు ఎడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓటు వేయాలని పంట కల్లాల వద్దకు వెళ్లి వడ్లు పట్టే కారు గుర్తుకు వేయాలని అభ్యర్థించారు.

మహాసభకు తరలిన ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలు

స్టేషన్‌ఘన్‌పూర్/రఘునాథపల్లి/నర్మెట/బచ్చన్నపేట/జనగామ రూరల్/దేవరుప్పుల: హైదరాబాద్‌లో శనివారం జరిగిన విశ్వరూప మహాసభకు మండలంలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద వర్గీకరణ సాధిస్తామని నినాదాలు చేశారు. అనంతరం ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలలో తరలి వెళ్లారు. సభకు తరలిన వారిలో ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ కొయ్యడ మల్లేష్, జిల్లా నాయకులు జేరిపోతుల సుధాకర్, కుమార్, అబ్బయ్య, నరేష్, రవి, సు రేందర్, ఎల్లయ్య, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గాదె శ్రీధర్, గోవిందు ఇసాక్, మంద శ్రీనివాస్, చాడ ఏలియా, భాస్కర్ తదితరులున్నారు.



నర్మెట : విశ్వరూప మహాసభకు తరలివెళ్తున్న మాదిగలు

కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక



రఘునాథపల్లి: మండలంలోని గబ్బెటకు చెందిన కాంగ్రెస్ నాయకులు రంగు శ్రీను, కత్తుల కొమురయ్య తదితరులు జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. శనివారం మండల కేంద్రంలో గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నం జనార్దన్, రంగు అంజయ్యల ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి గులాబీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వడ్లకొండ శివప్రసాద్, చిట్యాల యాదగిరి, ఎండి.రంజాన్, దశరథ, సోమయ్య, రాజు, సుధాకర్, సుధాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత మాటలు నమ్మొద్దు

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి
- తాటికొండ, కొత్తపల్లి, జిట్టిగూడెం గ్రామాల్లో విస్తృత ప్రచారం



తాటికొండలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్, బీజేపీ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని తాటికొండ, కొత్తపల్లి, జిట్టిగూడెంతండా గ్రామాల్లో శనివారం పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో డప్పు చప్పుళ్లు, డోలు వాయిద్యాలతో కడియంకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల క్రితం ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉంది అనే విషయమై ప్రజలు ఆలోచించాలని, సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు గడపగడపకు చేరాయన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కరెంటు కష్టాలు వస్తాయన్నారు.

ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా

చిల్పూరు: తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గానికి గతంలో ఎంతో అభివృద్ధి చేశా, అవి నేటికి కనపడుతున్నాయి. ఈసారి కూడా ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని గార్లగడ్డతండా, ఫత్తేపూర్, కృష్ణాజీగూడెం, పల్లగుట్ట, దేశాయితండా, నష్కల్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాలకు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో ముమ్మురంగా జరిగింది.

బియ్యం అందజేత

జనగామ రూరల్: మండలంలోని పెంబర్తికి చెందిన నిడిగొండ నాగయ్య ఇటీవల మృతి చెందాడు. శనివారం బీఆర్‌ఎస్ నాయకుడు కొండబోయిన రాజు కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. వారి వెంట చంద్రయ్య, నర్సయ్య,చంద్రమౌళి, అజయ్, సాయి, సతీష్, బాలకృష్ణ ఉన్నారు.

పన్నులతోనే గ్రామాల అభివృద్ధి



బచ్చన్నపేట : మండలంలోని కేసిరెడ్డిపల్లిలో ఇంటి, నల్లా పన్నులను వంద శాతం చెల్లించాలని, వాటితోనే గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్ అన్నారు. శనివారం గ్రామంలో ఇంటింటికి తిరిగి పలు పన్నులను వసూలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ వీధుల్లో చెత్తా చెదారం వేయకూడదన్నారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

Sd/- Y. CHANDRA RUSHI, B.Sc., L.L.B.
Advocate & Notary # 1-2-273, Opp: Court Building, Brundavan Colony,
JANGAON Town & Dist. Cell: 9848430926.

బహిరంగ ప్రకటన

Sd/- Y. CHANDRA RUSHI, B.Sc., L.L.B.
Advocate
1-2-273, Opp: Court Building, Brundavan Colony,
JANGAON, Dist: Jangaon, Cell: 9848430926